
ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 03 సంచిక -20 పేజీలు - 8 వెల - 03/- శనివారం 9 మే 2026

# ఫైళ్ల క్లియరెన్స్ వేగం పెంచాలి




**రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు కీలక సూచనలు**

- గవర్నెన్స్‌లో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ ముఖ్యం
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదు
- సిఎస్ నుంచి మండలస్థాయి వరకు ఫైళ్ల క్లీయరెన్స్ వేగం పెంచాలి
- ఆన్‌లైన్ ఫైలింగ్ అన్నది పూర్తిగా అందుబాటులోకి రావాలి
- మాన్యువల్ ఫైలింగ్ విధానం తుడిచిపెట్టుకు పోవాలి
- టెక్నాలజీతో పోటీపడి ముందుకు సాగాలి

**అమరావతి మే 8, (రిపబ్లిక్ న్యూస్):**
స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎస్, సెక్రటరీలు, హెచ్‌వోడీలు మొదలుకొని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెంచాలని ఆదేశించారు. రు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. వాట్సాప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నామని సీఎం తెలిపారు**మిగతాది** **2లో...**



# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

- రాష్ట్ర సిఎంగా సువేందు అధికారి -శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ -నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు



**కోల్‌కతా మే 8, (రిపబ్లిక్ న్యూస్):**
పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో **మిగతాది** **2లో...**

# పోలీస్ అధికారి భార్య హత్య

- జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్‌లో దారుణం
- విశ్రాంత పోలీస్ అధికారి వినయ్ రంజన్ సతీమణి హత్య
- ఇంటి పనిమనిషి కల్పనే సూత్రధారి



**హైదరాబాద్ మే 8, (రిపబ్లిక్ న్యూస్):**
జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో దారుణ హత్య జరిగింది. విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ (55) హత్యకు గురయ్యారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి నివాసంలో పని చేస్తున్న నేపాల్‌కు చెందిన పని మనిషి కల్పన ఈ హత్యలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. పోలీసుల అనుమానం ప్రకారం, కల్పన మరో ముగ్గురితో కలిసి ముందస్తు ప్రణాళికతో హత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.**మిగతాది** **2లో...**

# వీడని సస్పెన్స్!

**కొత్త ప్రభుత్వ ఏర్పాటులో తొలగని అనిశ్చితి..**

- అనేక నాటకీయ పరిణామాలు
- గవర్నర్ అర్లీకర్‌తో విజయ్ సమావేశం..
- 120 మంది బలాన్ని చూపెట్టిన దళపతి
- విసికె నుండి లేఖ అందలేదని అభ్యంతరం
- నేడు విజయ్ ప్రమాణ స్వీకారంపై సందిగ్ధం
- మద్దతు ప్రకటించిన వామపక్షాలు
- ప్రభుత్వంలో చేరబోమని ప్రకటన

**చెన్నై మే 8, (రిపబ్లిక్ న్యూస్):**
తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్ వీడటం లేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలకు అనేక రూపాల్లో అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు తమను **మిగతాది** **2లో...**



# రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- నగరంలో వరుస హత్యలు ఆందోళనకరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్ మే 8, (రిపబ్లిక్ న్యూస్):**
రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ **మిగతాది** **2లో...**

# కిడ్నీ రోగులకు అండగా ప్రభుత్వం

- రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి, మే 8, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా వీటి నిర్వహణ చేపడతాయని తెలిపారు. ఇప్పటికే కూటమి పాలనలో 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. అదనపు డయాలసిస్ **మిగతాది** **2లో...**



# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

- కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపనలు

**కొడంగల్ మే 8, (రిపబ్లిక్ న్యూస్):**
దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా



మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం**మిగతాది** **2లో...**

# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహరాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## పోలీస్ అధికారి భార్య హత్య

(మొదటి పేజీ తరువాయి)

తనూజ ఒంటరిగా ఉన్న విషయాన్ని తన గ్యాంగ్‌కు చెప్పిన కల్పన గురువారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో వారితో కలిసి హత్యకు పాల్పడినట్లు సమాచారం. హత్య అనంతరం ఇంట్లో ఉన్న బంగారం, నగదు తీసుకుని నిందితులు పరారైనట్లు పోలీసులు భావిస్తున్నారు. కాగా, 8 నెలలుగా ఆ ఇంట్లో కల్పన పని చేస్తోంది. మరోవైపు ఘటనాస్థలికి ఉన్నతాధికారులు చేరుకుని పరిశీలించారు. కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నివాస ప్రాంతంలో హత్య జరగడం సంచలనంగా మారింది. హత్య విషయం తెలిసిన వెంటనే రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఇంటికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేరుకున్నారు. కాగా, వినయ్ రంజన్ రాయ్ ప్రస్తుతం బెంగళూరులో ఉన్నట్లు తెలుస్తోంది.

-------------

## కిడ్నీ రోగులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలతో కలిపి మొత్తం 73 కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి అందుబాటులోకి వచ్చాయని మంత్రి సత్యకుమార్ వివరించారు. 'ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రుల్లో 61 కేంద్రాలు నడుస్తున్నాయని వివరించారు. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయని తెలిపారు. కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఐదేళ్లకు కలిపి సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వివరించారు. ఇక ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2,721పైగా డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 డయాలసిస్ మిషన్లు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 21,504 మంది కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉన్నారు.

## ఉన్నత విద్యకు వెళ్లే వారికి అండ

### పావలా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు

### కెలక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి మే 8, (రిపబ్లిక్ న్యూస్):**

దేశ విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లే విద్యార్థులకు పావలా వడ్డీకే విద్య రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్లను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించడమే లక్ష్యమని అన్నారు. చాలామంది రుణాలు అందక చదువుకలేక పోతున్నారని, అలాంటి వారికి అండగా నిలవాల్సి ఉందన్నారు. శుక్రవారం రాజధాని అమరావతిలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలతోపాటు తల్లికి వందనం, సంక్షేమంపై అధికారులకు సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అలాగే పథకాల అమలు, లబ్ధిదారుల ఇంటిగ్రేషన్‌పై వారికి సీఎం దిశానిర్దేశర చేశారు. అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీ శక్తి, దివ్యాంగశక్తి పథకాలపై చర్చించారు. దీపం-2.0 పథకం కింద 1.08 కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారని తెలిపారు. దీపం-2.0 పథకానికి ఇప్పటి వరకు రూ.3,504 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. స్త్రీ శక్తి కోసం ఏడాదికి రూ.1,940 కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. తల్లికి వందనం కింద 67 లక్షల మందికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఏజెన్సీల్లో కాఫీ, పసుపు, కుంకుమపువ్వు సాగుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు ప్రకటించారు. అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ల సమావేశం గురువారం రాజధాని అమరావతిలో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశం సాయంత్రం ముగిసింది.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

(మొదటి పేజీ తరువాయి)



ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల్లో భరోసా కల్పించేలా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఫైళ్ల క్లియరెన్స్ వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

. మాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఫైల్లక్లియరెన్స్, అవేర్, డేటా లేక్ అంశాలపై సీఎం సమీక్షించారు. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయని సీఎం అన్నారు. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యమని వ్యాఖ్యానించారు. 24 గంటల్లోపు ఈ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నామని వెల్లడించారు. జిల్లాల్లో ఇ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించాలని సూచించారు. జిల్లా స్థాయిలో హెచ్ఓడీలు తప్పనిసరిగా ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే విషయంలో, మరింత మెరుగైన పాలనకు కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలన్నారు. క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్ల వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చామని.. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. డిసెంబర్ నాటికి అన్ని సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని ఆదేశించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలన్నారు. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలని తెలిపారు. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలని అన్నారు. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు.

మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు.అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు.

# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయీ (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయీ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్-2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

# వీడని సస్పెన్స్!

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానించాలంటూ ఇప్పటికే రెండు సార్లు గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు.. లోక్‌భవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఇక శుక్రవారం సాయంత్రం టీవీకే అధినేత మూడోసారి గవర్నర్‌ను కలిశారు. తమకు 120 మంది సభ్యుల బలం ఉందని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు సమాచారం. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్.. విజయ్‌ని ఆహ్వానించారని వార్తలు వచ్చాయి. అలాగే సీఎంగా విజయ్ శనివారం ఉదయం 11 గంటలకు ప్రమాణస్వీకారం చేస్తారని కూడా విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే కొత్త ప్రభుత్వ ఏర్పాటు విషయంలో గవర్నర్ కార్యాలయం నుంచి మాత్రం ఎలాంటి ప్రకటనా వెలువడకపోవడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినట్టయ్యింది. విజయ్ టీవీకేకు అప్పటి వరకు మద్దతు ప్రకటించిన వీసీకే, ఐయూఎంఎల్‌ల తీరుతో ఈ ప్రతిష్టంభన నెలకొంది. వీసీకే అధికారికంగా మద్దతు లేఖను అందించలేదు. మధ్యాహ్నం వరకు.. టీవీకేకు మద్దతు ఇస్తామని ప్రకటించిన ఐయూఎంఎల్ సాయంత్రం వరకు తన మద్దతను ఉపసంహరించుకుంది. ఈ మేరకు ఐయూఎంఎల్ ఒక ప్రకటనను సైతం విడుదల చేసింది. ఫలితగా టీవీకే బలం 116కు పడిపోయినట్టయ్యింది. అయితే ఈ కారణంగానే గవర్నర్ కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదని తెలుస్తోంది. దీంతో తమిళ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

**టీవీకేకు మద్దతు లేఖ మెయిల్ చేసిన వీసీకే**

అనిశ్చిత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వీసీకే.. టీవీకేకు ఈమెయిల్ ద్వారా మద్దతు లేఖను పంపింది. ఈ విషయాన్ని వీసీకే ట్వీట్ ద్వారా తెలియజేసింది. కాగా వీసీకే, ఐయూఎంఎల్‌లకు ఇద్దరు చొప్పున ఎమ్మెల్యేలు ఉన్నారు.

**విజయ్ ప్రమాణస్వీకారంపై అనిశ్చితి**

శుక్రవారం సాయంత్రం మారిన పరిస్థితుల నడుమ సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారంపై మేఘాలు కమ్ముకున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు విజయ్ ప్రమాణస్వీకారం చేస్తారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే ఇప్పటికీ విజయ్ టీవీకే పార్టీ మెజారిటీ మార్కుకు రెండు స్థానాల దూరంలో ఉండటంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఆటంకం ఏర్పడిందని రాజకీయ పరిశీలకులు వివరిస్తున్నారు.

**ఫలితాలు వెలువడినప్పటి నుంచి రాజకీయ అనిశ్చితి**

ఈనెల 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి తమిళనాడులో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. మొత్తం 234 స్థానాలు కలిగి ఉన్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటు కోసం మ్యాజిక్ ఫిగర్ 118 స్థానాలను దక్కించుకోవాలి. అయితే ఫలితాల్లో ఏ ఒక్క పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోలేక పోయింది. విజయ్ టీవీకే 108 స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించి.. మ్యాజిక్ ఫిగర్‌కు 10 స్థానాల దూరంలో ఆగిపోయింది. డీఎంకే 59, ఏఐఏడీఎంకే 47 స్థానాలకు పరిమితమయ్యాయి. ఇక కాంగ్రెస్ ఐదు స్థానాలు, పీఎంకే నాలుగు, సీపీఐ(ఎం), సీపీఐ, ఐయూఎంఎల్, వీసీకే లు రెండు స్థానాల చొప్పున, బీజేపీ, డీఎండీకే, అమ్మ మక్కల్ మున్నేట్ర కజగంలు ఒక్క సీటు చొప్పున గెలుచుకున్నాయి.

**గవర్నర్‌ను ఇప్పటికే రెండు సార్లు కలిసిన విజయ్**

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో అతిపెద్ద పార్టీగా ఉన్న టీవీకే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అంతా భావించారు. కానీ ఇందుకు లోక్‌భవన్ బ్రేకులు వేసింది. ప్రభుత్వ ఏర్పాటుకు తమకు అవకాశమివ్వాలంటూ టీవీకే అధినేత విజయ్ ఇప్పటికే బుధ, గురు వారాల్లో రెండు సార్లు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌ను కలిశారు. కానీ స్పష్టమైన మెజారిటీ 118 స్థానాలు లేవనే కారణంతో గవర్నర్ రెండు సార్లు కూడా విజయ్ ప్రతిపాదనను తిరస్కరించారు.

**డీఎంకే-అన్నాడీఎంకే కూటమి ప్రభుత్వంపై ఊహాగానాలు**

ఒకానొక సమయంలో తమిళనాడులో బద్ధ శత్రువులైన డీఎంకే, అన్నాడీఎంకేలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని కూడా వార్తలు వచ్చాయి. బీజేపీని దూరం పెడితే తాము బయటి నుంచి అన్నాడీఎంకేకు మద్దతు తెలుపుతామని కొందరు డీఎంకే నేతలు కూడా ప్రతిపాదించినట్టు కథనాలు వెలువడ్డాయి. ఈ కూటమి ఏర్పాటుపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నట్టు కూడా వార్తలు గుప్పుమన్నాయి. అయితే ఈ వార్తలను డీఎంకే తోసిపుచ్చింది.

**విజయ్‌కి మద్దతు తెలుపుతున్న పార్టీలు**

విజయ్ టీవీకేకు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, వీసీకేకు మద్దతు తెలిపాయి. మొదటగా మద్దతు తెలిపిన పార్టీ కాంగ్రెస్. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ పార్టీ టీవీకేకు మద్దతు తెలపడంతో బలం 113కు చేరింది. తాజాగా మిగిలిన పార్టీలు కూడా సపోర్ట్ ఇవ్వడంతో అది మ్యాజిక్ ఫిగర్‌ను చేరినట్టయ్యింది. డీఎంకేతో పొత్తుతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు టీవీకే పార్టీకి మద్దతు ఇస్తోంది. కాగా కొత్తగా ఏర్పడనున్న విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో మద్దతు ఇస్తున్న పార్టీలకు కూడా క్యాబినెట్ బెర్తులు దక్కనున్నట్టు తెలుస్తోంది. ఇందులో వామపక్షాలకు రెండు, వీసికేకు ఒక స్థానం దక్కనున్నట్టు వార్తలు వస్తున్నాయి.

**బయటనుంచే మద్దతు : వామపక్షాలు**

చెన్నైలో సంయుక్త పత్రికా సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.వీరపాండ్యన్ మాట్లాడుతూ టీవీకేకు మద్దతునివ్వాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. టీవీకే మంత్రివర్గంలో తాము చేరబోవడం లేదని తెలిపారు. బయటనుంచే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సంక్షోభ నివారణకు, గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని బీజేపీ ఆడుతున్న నాటకానికి తెరదించడానికే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. మతోన్మాద శక్తులను వ్యతిరేకిస్తూ, తమిళనాడు హక్కులను పరిరక్షిస్తూ సాగించే పోరాటాల్లో డీఎంకేతో కలిసి తాము ముందుకు సాగుతామని అన్నారు.

**కృతజ్ఞతలు తెలిపిన విజయ్**

వామపక్షాలు మద్దతు ప్రకటించిన వెంటనే విజయ్ సీపీఐ(ఎం), సీపీఐ కార్యాలయాలకు వెళ్లి ఆయా పార్టీల నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సవాళ్లతో కూడిన ఇటువంటి పరిస్థితుల్లో మద్దతు తెలియజేసినందుకు చాలా కృతజ్ఞుడిని అంటూ విజయ్ తెలిపారని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కె.బాలకృష్ణన్ చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మతోన్మాద శక్తులను అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారన్నారు. తమిళనాడులో సుస్థిరమైన, లౌకిక, ప్రజాస్వామ్య ప్రభుత్వ ఏర్పాటు కోసమే టీవీకేకు మద్దతునిచ్చామని సీపీఐ తెలియజేసింది.

# భోజనం గ్రామంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## 11 నుంచి 14 వరకు శ్రీముక్తేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

## నూతనంగా నిర్మించిన శ్రీముక్తేశ్వర స్వామి ఆలయం

**బండి ఆత్మకూరు, మే 8, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం, భోజనం గ్రామంలో వెలసిన శ్రీముక్తేశ్వర స్వామి ఆలయంలో శ్రీముక్తేశ్వర స్వామి వారి ధ్వజ, పరివార సమేత లక్ష్మి, గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఈనెల 11వ తేదీ నుంచి 14వరకు జరగనున్నట్లు ఆలయ చైర్మన్ సగినేల శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో వెలసిన అతి పురాతన ఆలయం శ్రీముక్తేశ్వర స్వామి ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.



**పూజా వివరాలు**

11వ తేదీ సోమవారం సాయంత్రం 3: 30 నిమిషాలకు గణపతి ప్రార్ధన, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడునని ఆలయ ప్రధాన అర్చకులు వెల్లాల యజ్ఞ రామయ్య శర్మ తెలిపారు. 12 వతేది మంగళవారం ఏకాదశి రోజున గణపతి పూజ, పుణ్యహవాచనం, దీక్షాకంకణధారణ, యాగశాల ప్రవేశము, పంచగవ్యప్రాసన, రుత్విక్ వరణము, అఖండప్రజ్వలన, ప్రధాన కలశస్థాపన, సర్వదేవతాపూజ, యంత్రములకు నైవేద్యము, మంత్రపుష్పం, నీరాజనం వంటి కార్యక్రమాలు జరుగును. అదే రోజు సాయంత్రం మృత్సోగ్రహణము, నవగ్రహ పూజ, నక్షత్ర జపములు, జలాధివాసం, దీక్షహోమము, తీర్థప్రసాద వినియోగము, మహామంగళహారతి, ప్రదోషపూజ, వేద ఆశీర్వచనము వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయనీ అర్చకులు వివరించారు. 13వ తేదీ బుధవారం రోజున నవగ్రహ నక్షత్ర జపములు, మూలవిరాట్ లకు ప్రభాత పూజ, అభిషేకములు, గ్రామోత్సవమునకు భక్తులచే సామూహిక హోమాలు, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. అదే రోజు సాయంత్రం మూల విరాట్ లకు ధాన్యాధివాసం, పుష్పాధివాసం, మహా మంగళహారతి, స్వస్తి వాచనములు, వేదస్వస్తి, తీర్ధ ప్రసాద వినియోగము నిర్వహించడం జరుగుతుందన్నారు. 14 తేదీ గురువారం మేలుకొలుపు సేవ, మూలవిరాట్ జపములు, ఉదయం 9 గంటల నుంచి మూలవిరాట్ లకు ధ్వజయంత్రస్థాపన, కళాన్యాసము, విగ్రహ ప్రతిష్ట, ద్వజ ప్రతిష్ట, కక్షజ్వాలా, కూస్మాండబలి, ప్రధాన దేవతాహోమం, వేద ఆశీర్వచనం, మహాపూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే అదే రోజు సాయంత్రం శ్రీవారి ఉత్సవ మూర్తుల గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు.

**భక్తుల కాలక్షేపం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు**

విగ్రహ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని 13వ తేదీ విగ్రహల గ్రామోత్సవం సందర్భంగా స్వామివారి వెంట చెక్కభజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. అలాగే 14వ తేదీ ప్రతిష్ట మహోత్సవం అనంతరం శ్రీవారి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ కు చెందిన శ్రీ లక్ష్మీ తేజస్విని కోలాటం బృందం ప్రత్యేక కోలాటం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తాదులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు ఆకాంక్షించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా నిర్వహించాలి

## యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

**అనంతపురం సంక్షేమం, మే 08,(రిపబ్లిక్ న్యూస్):** ఎస్ఐఆర్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా నిర్వహించాలని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా

కమిటీ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ల సమగ్ర సవరణపై అవగాహన కార్యక్రమాలు నగరంలోని పలు మస్జిద్‌లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మస్జిద్‌లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. అనంతరం ఈద్గా మస్జిద్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను మస్జీద్ ఇమాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముతవలీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే ఎం షకీల్ షఫీ , యుజెఎసి నాయకులు జాఫర్, వసీం, దాదా గాంధీ, కాగజ్ ఘర్ రిజ్వాన్, సైఫుల్లా, జావేద్, రియాజ్ , సిరాజ్ , షఫీతో పాటు జమాఅతే ఇస్లామీ హింద్ నాయకులు హాజీపీరా, సిరాజ్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలోనే సమాజంలోని ఉలేమాలు, పెద్దలు, విద్యావంతులు, మేధావులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్ఐఆర్‌పై సమగ్ర చర్చ జరపనున్నట్లు కె.యం. షకీల్ షఫీ, జాఫర్ తెలిపారు.






**ఓట్ల తొలగింపు ప్రక్రియ విషయంలో అప్రమత్తంగా ఉండాలి**

ఈ సందర్భంగా యుజెఏసి కన్వీనర్ జాఫర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ అనేది ఎన్నికల సంఘం నిర్వహించే నిరంతర ప్రక్రియ అని, సాధారణంగా మరణించిన వారి పేర్ల తొలగింపు, డబుల్ ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్ల చేర్పులు వంటి అంశాల కోసం ఈ ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ ప్రక్రియ కులం, మతం, రాజకీయ పార్టీల కోణంలో విభజించబడుతున్నదన్న విమర్శలు రావడం ఆందోళనకరమని అన్నారు. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు రావడం దురదృష్టకరమని తెలిపారు. ప్రజలందరూ ఎస్ఐఆర్ యొక్క అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని అవగాహనతో ముందుకు రావాలని వారు కోరారు. సంబంధిత బీఎల్ఓలకు తమ గుర్తింపు కార్డులను సమర్పించి ఓట్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, అలాగే ఫారం-7 ద్వారా ఓట్ల తొలగింపు ప్రక్రియ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వాల ఒత్తిళ్ల నేపథ్యంలో దేశంలో గతంలో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తిన విషయాలను ప్రస్తావించారు. అయితేఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీపై దుష్ప్రచారం

## బురద చల్లే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం -గౌరవాధ్యక్షుడు ఎం. సుబ్బారావు హెచ్చరిక

**ఉమ్మడి అనంతపురం ఎడ్యుకేషన్, మే 08,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీపై సోషల్ మీడియాలో జరుగుతున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సొసైటీ ఎంప్లాయిస్ గౌరవాధ్యక్షుడు ఎం. సుబ్బారావు హెచ్చరించారు. రాజకీయ ప్రేరేపణలతో కొందరు వ్యక్తులు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.



శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించారు.


**రాజకీయ దురుద్దేశంతో బురద జల్లడం బాధాకరం**


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండే గంగాశేఖర్ అనే వ్యక్తి సొసైటీ నిబంధనలపై అవగాహన లేకుండానే నిరాధార ఆరోపణలతో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. న్యాయస్థానంలో దాఖలు చేసిన పిల్‌కు ఇప్పటివరకు స్క్రూటీ కూడా కాలేదని, కేసు నంబర్ సైతం నమోదు కాలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కొందరు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. 33 ఏళ్ల చరిత్ర కలిగిన బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీలో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, లక్షలాది మంది విద్యార్థులు చదువుకున్నారని తెలిపారు. ఈ సంస్థలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. పేద విద్యార్థులకు ఉచిత రాయితీ విద్య అందిస్తూ సమాజ సేవ చేస్తున్న సంస్థపై రాజకీయ దురుద్దేశంతో బురద జల్లడం బాధాకరమన్నారు.

సొసైటీ పూర్తిగా కుటుంబ సభ్యుల విరాళాలతో ఏర్పడినదని, ప్రభుత్వం నుంచి ఎలాంటి గ్రాంట్లు తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. భవనాలు, క్రీడా మైదానాలు, ఫర్నిచర్, ఇతర వసతుల కోసం ప్రభుత్వ నిధులు కూడా పొందలేదన్నారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ యాక్ట్1982లోని కొన్ని నిబంధనలు తమ సొసైటీకి వర్తించవని పేర్కొన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్2001 సెక్షన్ 18 ప్రకారం సొసైటీకి భూములు కొనుగోలు, విక్రయాలు, మార్టిగేజ్ చేసే హక్కు ఉందన్నారు.

**ప్రభుత్వ,దేవాదాయ,ఇరిగేషన్,వక్ఫ్ భూములు కావు**

సొసైటీ బైలాస్‌లో కూడా భూములను కొనుగోలు చేయడం, విక్రయించడం, మార్టిగేజ్ చేయడం వంటి అంశాలు 2008లోనే చేర్చబడ్డాయని, దీనికి జిల్లా రిజిస్ట్రార్ ఆఫ్ అస్యూరెన్స్ ఆమోదం కూడా లభించిందన్నారు. ఈ నిబంధనల మేరకే కదిరి మున్సిపాలిటీలోని 1.66 ఎకరాల భూమి విక్రయించామని, ముదిగుబ్బ మండలం గుంజేపల్లిలో ఉపయోగం లేని 2.60 ఎకరాల భూమిని విక్రయించి దానికి బదులుగా మరో భూమిని కొనుగోలు చేశామని వివరించారు. సొసైటీ అమ్మిన భూములు అసైన్డ్, ప్రభుత్వ, దేవాదాయ, ఇరిగేషన్ లేదా వక్ఫ్ భూములు కావని స్పష్టం చేశారు. సొసైటీ స్వంతంగా సంపాదించిన భూములేనని, వాటిని విక్రయించే హక్కు సొసైటీకి ఉందన్నారు. ఈ వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూపిస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన వ్యక్తులపై పరువు నష్టం దావాలు వేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు పోలీసు, న్యాయపరమైన చర్యలు చేపడతామని సుబ్బారావు హెచ్చరించారు.



# రైతు రాయితీ పై సాగు పరికరాలు తీసుకోండి

## వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్

**చిప్పగిరి, మే, 8,( రిపబ్లిక్ న్యూస్)** రైతులు రాయితీపై సాగు పరికరాలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు, వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పనిముట్లు ఇవ్వడానికి స్కీం రిలీజ్ చేశారని, ఎస్సీ ఎస్టీ ,చిన్న మరియు సన్నకారు రైతులు మహిళలకు 50% సబ్సిడీ ఉంటుందని ,ఇతర రైతులకు 40 % ఉంటుందని ట్రాక్టర్, సీడర్ రోటవేటర్, పవర్ టిల్లర్ ,హార్వెస్టర్, స్ప్రేయర్, మొదలగు యంత్రాలు సబ్సిడీ వర్తిస్తుందని ,రైతులు మే 5 నుండి 19 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, మే 23 నుండి 25 వ తేదీ వరకు లాటరీ ఉంటుందని, మే 26 నుండి జూన్ 9 వ తేదీ వరకు రైతు చెల్లింపు ఉంటుందని, మే 26 నుండి జూన్ 26 వరకు సరఫరా చేస్తారని, జూన్ 30 సబ్సిడీ విడుదల చేస్తారని, సబ్సిడీ కావలసిన పత్రాలు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, భూమి పాస్ బుక్, వన్ బి ఒరిజినల్ ,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ,ఎస్సీ ఎస్టీలకు మాత్రమే కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, పొలం తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసి ఉండాలని తెలిపారు.



# డిప్యూటీ ఎంపీడీవోగా గోపాల్ పదవీ బాధ్యతలు

## ప్రజాసేవే లక్ష్యం: డిప్యూటీ ఎంపీడీవో గోపాల్

**దేవనకొండ, మే 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** దేవనకొండ మండల డిప్యూటీ ఎంపీడీవోగా గోపాల్ అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం గోపాల్ మాట్లాడుతూ ప్రజాసేవే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేక దృష్టి సారి స్తామని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల పట్ల మర్యాదగావ్యవహరించాలని, పారదర్శక పరిపాలనకు కట్టుబడి పనిచేయాలని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని గోపాల్ సూచించారు. గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మండల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



# బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి



**అనంతపురం / రాప్తాడు (క్రైమ్),మే 08,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముందుండే వైఎస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. రూరల్ మండలం పాపంపేట పంచాయతీ పరిధిలోని బిందెల కాలనీకి చెందిన కూరగాయల భాషా ఇటీవల ప్రమాదవశాత్తు కాలు గాయం కావడంతో చికిత్స పొందుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వెంటనే భాషా నివాసానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని పరామర్శించారు. భాషా ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి ఆయన తెలుసుకున్నారు. గాయంతో ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అవసరమైన వైద్య సహాయం, ఇతర సహకారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. సమాచారం అందిన వెంటనే బాధితుడి ఇంటికి చేరుకుని పరామర్శించడం ఆయనకు ప్రజల పట్ల ఉన్న అనుబంధానికి నిదర్శనమని నాయకులు కొనియాడారు. భాషా కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ట్రైనింగ్ ప్రోగ్రామ్ కం వర్క్ షాప్ లో కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సిబ్బంది

**ఎమ్మిగనూరు, మే, 8(,రిపబ్లిక్ న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకుల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ / బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు మరియు సీనియర్ అధికారుల కోసం విజయవాడ రీజియన్ ఆధ్వర్యంలో అనంతపురంలోని హోటల్ “మాసినేని గ్రాండ్‌లో “ నిర్వహిస్తున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ కమ్ వర్క్‌షాప్‌కు ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ బండ నరసప్ప, డైరెక్టర్లు మెహథక్ మహబూబ్ బాషా, ఓజం వెంకటేశ్వర్ రెడ్డి, కదిరికోట శాలేము, వాల్మీకి రాజు మరియు బ్యాంక్ ఐటి ఆఫీసర్ ఈ. అశోక్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.



# ఎల్‌బీజీ - ఎంజీ కాలనీ వాసుల మురుగు నీటి సమస్య పరిష్కరించాలి

**41వ వార్డు సచివాలయంలో సిపిఐ నేతల వినతి పత్రం**
**కాలువ నిర్మాణానికి హామీ ఇచ్చిన అధికారులు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 8)**కర్నూలు నగరంలోని 17వ వార్డులో ఉన్న ఎల్‌బీజీ నగర్, ఎంజీ నగర్ కాలనీల్లో నెలకొన్న మురుగు నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జొహరాపురంలోని 41వ వార్డు సచివాలయం అడ్మిన్ టి. మహేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునియప్ప, నగర సహాయ కార్యదర్శి సి. మహేష్ మాట్లాడుతూడ గత 20 సంవత్సరాలుగా ఎల్‌బీజీ నగర్, ఎంజీ నగర్ కాలనీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాలనీల మధ్య ఉన్న మట్టి కాలువ ద్వారా మురుగు నీరు హంద్రీ వైపు వెళ్లేదని, అయితే 914/బి సర్వే నంబర్‌లోని ఖాళీ స్థలంలో మట్టి వేసి కాలువను పూర్తిగా మూసివేయడంతో మురుగు నీరు కాలనీలోనే నిలిచిపోతుందని ఆరోపించారు. అలాగే ఎంజీ నగర్‌లో ఉన్న తూము ద్వారా కెనాల్ నీరు క్రింద ఉన్న పొలాలకు వెళ్లేదని, అదే మార్గంలో మురుగు నీరు కూడా వెళ్లేదని చెప్పారు. ప్రస్తుతం దాదాపు 6 నుంచి 8 అడుగుల వెడల్పు ఉన్న కాలువ పూర్తిగా మూసుకుపోయిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మురుగు నీరు వెళ్లే విధంగా శాశ్వత కాలువ నిర్మించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన సచివాలయం అడ్మిన్ టి. మహేష్ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాసులు, నగర కార్యవర్గ సభ్యులు సి. కుమార్, ఎంజీ నగర్ శాఖ కార్యదర్శి ఎం. మహేష్, చంద్ర, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

# పూడిచెర్ల గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమం

**మండల విద్యాశాఖ అధికారి జి ఓంకార్ యాదవ్**




**ఓర్వకల్లు ప్రతినిధి, మే 8 (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజున పూడిచెర్ల గ్రామం నందు బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జీ ఓంకార్ యాదవ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. విజయలక్ష్మి , ఎ. సురేష్ , షాజియా నయీమ్ ,మరియు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వీజూా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అనగా మధ్యాహ్నం భోజనం పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బెల్ట్, నోటు పుస్తకాలు మొదలగునవి ఉచితంగా అందజేస్తున్నారని తెలియజేయడం జరిగింది.


# పూడిచెర్లలో సీసీఆర్‌సీ సమావేశం

**- కౌలు రైతులకు అవగాహన -మండల వ్యవసాయ అధికారి మధుమతి**



**ఓర్వకల్లు ప్రతినిధి, మే 8 (రిపబ్లిక్ న్యూస్):** ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో నిర్వహించిన సీసీఆర్‌సీ సమావేశంలో కౌలు రైతులు మే 30లోపు సంబంధిత వీఆర్వోలను సంప్రదించి కౌలు కార్డులు పొందితే పంట నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అలాగే వ్యవసాయ యంత్ర పరికరాలపై ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం, జనరల్ రైతులకు 40 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు. రైతులు APAIMS యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ప్రభుత్వ వ్యవసాయ సమాచారాన్ని పొందాలని, అన్ని పథకాల కోసం ఫార్మర్ ఐడి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశానికి వీఏఏ, వీఆర్‌ఏలు మరియు గ్రామ రైతులు హాజరయ్యారు.

## మాజీ సర్పంచ్ కుమారుడు వివాహానికి హాజరైన బుగ్గన అర్జున్ రెడ్డి



**బేతంచెర్ల ప్రతినిధి, మే 8(రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండల పరిధిలోని బుగ్గానిపల్లె తాండ గ్రామ మాజీ సర్పంచ్ మాల్యా ఆదిలక్ష్మి బాయి & మాల్యా వెంకటేశ్వర నాయక్ దంపతుల కుమారుడు ,కిరణ్ నాయక్ & విజయలక్ష్మి బాయి, వీరి వివాహం ప్యాపిలి మండల పరిధిలోని అలేబాద్ తాండ లో జరిగినది ఈ వివాహానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు ,బుగ్గన అర్జున్ రెడ్డి, నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. బుగ్గన అర్జున్ రెడ్డి తోపాటు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మెట్టుపల్లె వెంకటేశ్వర రెడ్డి, డోన్ మండల వైసిపి నాయకులు శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి బద్దల రాజకుమార్, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, వైసిపి నాయకులు బుగ్గన కుమార్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి అడపాల తిరుమలేష్, పబ్లిసిటీ వింగ్ వలి భాష, రియాజ్ పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు

# ఆటంకాలు లేకుండా డబుల్ రైల్వే లైన్ పనులు

**ఈద్గాచెన్నమ్మ సర్కిల్‌కు కొత్త రహదారి అనుసంధానంపై అధికారుల దృష్టి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 8)**
కర్నూలు నగరంలోని ఆనంద్ థియేటర్ సమీపంలో చేపడుతున్న డబుల్ రైల్వే ట్రాక్ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఈద్గా ప్రాంతంలో రైల్వే ట్రాక్ వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.





డబుల్ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి పైప్‌లైన్‌లు, కల్వర్టులు, డ్రైనేజీ కాలువల మార్పిడి పనులను వేగవంతం చేయాలని సూచించారు. రైల్వే శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మున్సిపల్, ఆర్ & బి, జలవనరుల, విద్యుత్ శాఖల అధికారులు కలిసి పనులు చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాట్లను మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షించాలని ఆదేశించారు.
అదేవిధంగా ఈద్గా వద్ద రైల్వే ట్రాక్ పక్కన నుంచి ఇందిరమ్మ కట్ట మీదుగా చెన్నమ్మ సర్కిల్ సమీపంలోని జాతీయ రహదారికి అనుసంధానం చేసే కొత్త రహదారి ప్రతిపాదనలను కమిషనర్ పరిశీలించారు. ఈ మార్గం అమలులోకి వస్తే నగర ట్రాఫిక్ సమస్యలకు కొంత ఉపశమనం లభించే అవకాశముందని అధికారులు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈ కృష్ణలతతో పాటు రైల్వే, ఆర్ & బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలు సర్వజన ఆసుపత్రిలో ఘనంగా ఫైర్ సేఫ్టీ వీక్

**అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన - సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహణ**








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 8)**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న "ఫైర్ సేఫ్టీ వీక్" కార్యక్రమాల్లో భాగంగా అగ్నిమాపక భద్రతపై అవగాహన కార్యక్రమం మరియు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో రోగులను సురక్షితంగా తరలించే విధానాలపై సిబ్బందికి ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు.
ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆసుపత్రి వంటి రద్దీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తొలి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణాలతో మంటలు చెలరేగిన సందర్భాల్లో ముందుగా రోగులను భయాందోళనలకు గురిచేయకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరాన్ని వివరించారు.
అలాగే అగ్నిమాపక పరికరాల వినియోగం, నిర్వహణపై నర్సింగ్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మాక్ డ్రిల్ సందర్భంగా అగ్నిమాపక యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించి, అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో వివరించారు.
ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ వి. పద్మజ, అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన డాక్టర్ శివ బాల, డాక్టర్ సునీల్ ప్రశాంత్, డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయ్‌తో పాటు నర్సింగ్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలల దందాపై ఏఐఎస్ఎఫ్ ఫైర్

**ముందస్తు అడ్మిషన్లు, పుస్తకాల వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని డీఈవోకు వినతి**

**అనంతపురం అర్బన్, మే 08,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ముందస్తు అడ్మిషన్లు, పుస్తకాల వ్యాపారం, అనుమతులు లేకుండా బ్రాంచ్‌ల నిర్వహణ వంటి అక్రమాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ప్రసాద్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు.



**తల్లిదండ్రులను మభ్యపెట్టి భారీ మొత్తాల్లో వసూళ్లు**
ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, నగర అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్లు చేపట్టకూడదన్న ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ నగరంలోని పలు కార్పొరేట్ పాఠశాలలు ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాయని మండిపడ్డారు. "మేలో అడ్మిషన్ తీసుకుంటే ఒక ఫీజు.. జూన్, జూలైలో అయితే మరో ఫీజు" అంటూ తల్లిదండ్రులను మభ్యపెట్టి భారీ మొత్తాల్లో వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. శ్రీ చైతన్య, నారాయణ, ఇన్ఫినిటీ, బీఎస్ ఇంటర్నేషనల్ స్కూల్, వెరీడియన్, భాష్యం, ఏరా ఇంటర్నేషనల్ స్కూల్, సంసిద్ తదితర విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేపడుతున్నాయని పేర్కొన్నారు.

**రెండు బ్రాంచ్‌లకు మాత్రమే అనుమతులు తీసుకుని ఐదు, ఆరు బ్రాంచ్‌లు నిర్వహణ**
అంతేకాకుండా పాఠశాలల పేర్లతోనే ప్రత్యేకంగా ముద్రించిన పుస్తకాలను విద్యార్థులకు బలవంతంగా విక్రయిస్తూ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారని విమర్శించారు. పుస్తకాలతో పాటు షూ, టై, బెల్ట్, యూనిఫాం పేర్లతో కూడా తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని తెలిపారు. జిల్లాలో రెండు బ్రాంచ్‌లకు మాత్రమే అనుమతులు తీసుకుని ఐదు, ఆరు బ్రాంచ్‌లు నిర్వహిస్తున్న పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఒక సెక్షన్‌కు అనుమతి పొంది మూడు, నాలుగు సెక్షన్లు నడుపుతున్న విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ ఆదేశాలను పట్టించుకోకుండా ముందస్తు అడ్మిషన్లు, పుస్తకాల వ్యాపారం కొనసాగిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు నాని, బాబ్జాన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలేటి స్వామి ఆలయం లో రూము లు కాళీలు లేవు

**- సామాన్య,పేద, మధ్యతరగతి భక్తులకు ఆలయంలో రూములు దొరకని వైనం**

**- రాజకీయ నాయకులకు, ఉన్నత హోదా కలిగిన వారికి మాత్రమే, ఎల్లప్పుడూ వాళ్లకు టెంపుల్ లో రూమ్ లు**



**బేతంచెర్ల ప్రతినిధి, మే 8 (రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం లో గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ శ్రీ మద్దిలేటి స్వామి టెంపుల్ లో, ప్రతివారం అడ్వాన్స్ బుకింగ్ లు అని నిత్యం రూములకు హౌస్ ఫుల్ బోర్డులు , హౌస్ ఫుల్ బోర్డు పెట్టిన రాజకీయ నాయకులకు, అధికారం కలవారికి మాత్రం రూమ్ లు అరేంజ్ చేస్తున్న వైనం,ఆలయ ఉప కమిషనర్ రూమ్ బుకింగ్ లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భక్తుల విన్నపం , ఆలయ ఉన్నత అధికారులు పేద ప్రజలకు, భక్తాదులకు రూమ్ లను ఇచ్చేలా సత్వర చర్యలు తీసుకోవాలని భక్తులు ప్రజల విజ్ఞప్తిబేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన మద్దిలేటి దేవస్థానం లో రూము లు దొరుకక నానా ఇబ్బందులకు గురవుతున్నామని భక్తాదులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. వారు మాట్లాడుతూ. పెళ్లిళ్లు, తల వెంట్రుకలు, వేరే ఫంక్షన్లు మద్దిలేటి స్వామిలో చేసుకోవాలంటే, రూములు దొరుకుతాయో లేదో అని ఆందోళన చెందుతున్నామన్నారు. ఎప్పుడూ అడిగినా, ముందుగానే రూములు బుక్ అయ్యాయని ఆలయ సిబ్బంది చెబుతున్నారని అన్నారు. రాజకీయ నాయకులకు, హోదా కలిగిన అధికారులకు ఫోన్ కాల్ ద్వారానే రూములు బుక్ అవుతున్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనా ఆలయ ఉన్నతాధికారులు సాధారణ ప్రజలకు, భక్తాదుల అందరికీ రూములు ఇచ్చేలా ప్రత్యేక చర్య తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలయ ఉప కమిషనర్ వివరణ ఇస్తూ. భవిష్యత్తులో భక్తుల సహకారంతో మరిన్ని రూములు నిర్మించి , రానున్న రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన అన్నారు.

# గుత్తి పట్టణంలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

**విద్య ను వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి**

**ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి**

**కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఆర్టిఈ యాక్ట్ ను వర్తింప చెయ్యాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్**



**గుత్తి మే 08: (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుత్తి పట్టణంలో ఉన్నటువంటి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు పత్రిక విలేకరుల తో సమావేశం నిర్వహించడంజరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ మాట్లాడుతూ గుత్తి పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగానే 2026-2027 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ చేసుకుంటున్నారు ఇప్పుడే ప్రతి గ్రామాలకు వెళ్లి ప్రతి పట్టణంలో తిరిగి ముందస్తుగా అడ్మిషన్లు చేసుకుంటే ప్రభుత్వ విద్యా సంస్థలలో అడ్మిషన్లు తగ్గిపోతుంది ప్రభుత్వ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు తగ్గిపోతే ప్రభుత్వ విద్యాసంస్థలు మూతబడి పోతాయి, ఇప్పుడే దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 2000 వేల ప్రభుత్వ పాఠశాలలు అడ్మిషన్ లేక మూసి వేయడం జరిగింది ప్రభుత్వ పాఠశాలను మూసివేస్తే ఇప్పుడు చదువుకుంటునటువంటి విద్యార్థులు నిరుఉద్యోగులు రేపటి రోజున ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉద్యోగ నోటిఫికేషన్ కావచ్చు ఉద్యోగం చేయలేని పరిస్థితి కనబడుతుంది కాబట్టి అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నటువంటి ప్రైవేట్ కార్పోటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి అని జిల్లా విద్యాశాఖ అధికారులు కోరుతున్నాము అదేవిధంగా అడ్మిషన్లు చేసేది కాకోకుండా ఈ కార్పొరేట్ విద్యాసంస్థల్లో వాళ్ల పాఠశాలల పేరుతో ముద్రించినటువంటి పుస్తకాలను కూడా అక్రమంగా అమ్ముకుంటున్నారు అదేవిధంగా వేలాది నుండి వేలాది రూపాయలు ఫీజులు చేస్తూ కోర్సులపేరుట వసులు చేస్తున్నారు వీటిని అరికట్టకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గుత్తి పట్టణ నాయకులు వంశీ వేణు పురుషోత్తం కిరణ్ మంజు రోహిత్ హరి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల బలోపేతానికి కూటమి కట్టుబడి ఉంది

**"బడి పిలుస్తోంది" కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**





**అనంతపురం /శింగనమల, మే 08,(రిపబ్లిక్ న్యూస్):**
శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలం దుర్గం గ్రామంలో నిర్వహించిన "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపుపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి అనేక సంస్కరణలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు."బడి పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా ప్రతి బాలబాలిక ప్రభుత్వ పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, నాణ్యమైన బోధన, సాంకేతిక విద్య అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రభుత్వ బడుల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో 10 మంది విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించారు. ఇందులో ప్రైవేటు పాఠశాలల నుంచి ముగ్గురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వ బడులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయనే దానికి ఇది నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఏఐ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం





**గుత్తి మే 08: (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణంలోని శుక్రవారం ఏ డి ఏ వెంకటరాముడు ఆధ్వర్యంలో ముస్తాక్ అహ్మద్ ఖాన్ ఎం ఏ ఓ ప్రత్యేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ శిక్షణ కార్యక్రమాన్ని గుత్తి హాండ్స్ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, సిబ్బంది, యువ ప్రొఫెషనల్స్ మరియు సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఐ యొక్క ప్రస్తుత వినియోగాలు, భవిష్యత్తులో దాని ప్రాముఖ్యత, కార్యాలయ పనుల్లో ఏఐ ద్వారా సాధ్యమయ్యే మార్పులు, డేటా నిర్వహణ, కమ్యూనికేషన్, వ్యవసాయం మరియు పరిపాలన రంగాల్లో ఏఐ వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా సదీష్ బాబు (యంగ్ ప్రొఫెషనల్ , అప్పప్స్ ) సిబ్బందికి ఏఐ పై సమగ్ర శిక్షణ అందించారు. చాగప్ట్ వంటి ఆధునిక ఏఐ టూల్స్ వినియోగం, రిపోర్ట్ తయారీ, డేటా విశ్లేషణ, ఆఫీస్ కమ్యూనికేషన్, ప్రెజెంటేషన్స్ తయారీ మరియు వ్యవసాయ రంగంలో ఏఐ ఉపయోగాలపై ప్రత్యక్ష డెమో ద్వారా వివరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషించబోతుందని తెలిపారు.అదేవిధంగా హాండ్స్ నారాయణ స్వామి గారు అగ్రోఫారెస్ట్రీ (ఆగ్రోఫారెస్ట్రీ ) కార్యక్రమంపై సిబ్బందికి ప్రత్యేక అవగాహన కల్పించారు. అగ్రోఫారెస్ట్రీ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణలో దాని పాత్ర మరియు భూమి సారాన్ని పెంపొందించడంలో దాని ప్రాముఖ్యతను వివరించారు.
పాల్గొన్న అధికారులు మరియు సిబ్బంది ఏఐ ద్వారా కార్యనిర్వహణను మరింత సమర్థవంతంగా ఎలా మార్చుకోవచ్చో తెలుసుకుని ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోవెంకట రాముడు ఏ డి ఏ ముస్తాక్ అహ్మద్ ఖాన్ ముని కృష్ణ మెహబూబ్ బాషా అవినాష్ కుమార్ విజయ కుమార్ గీతావాణి నారాయణ స్వామి జేరి అసిస్ట్ , కిషోర్ ఆంజనేయులు, ఏవో 'సరే కృష్ణ రజిని సునీత ఫయాజ్ , పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ ను తరలించి ప్రజల ప్రాణాలను కాపాడండి

**చెలరేగిన మంటలను అదుపు చేసి పొగను నియంత్రించండి**

**పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర డిమాండ్**



**అనంతపురం టౌన్, మే 08: (రిపబ్లిక్ న్యూస్)**
డంపింగ్ యార్డ్ ను తరలించి ప్రజల ప్రాణాలను కాపాడండి అని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్క్లబ్‌లో శుక్రవారం డంపింగ్ యార్డ్ పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఆర్ఐఓ కిష్టప్ప, పీడీఎస్‌యూ నాయకులు బండారు శంకర్, వీరనారప్ప, పక్రుద్దీన్, ఏఐకేఎంఎస్ నాయకుడు పీ.కిష్ట, ఐఎఫ్‌టీయూ నాయకుడు ఎర్రిస్వామి తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో కార్యదర్శి వీరేంద్ర మాట్లాడుతూ నగరంలోని గుత్తిరోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ లో మంటలు చెలరేగడంతో అధికంగా పొగ విస్తరిస్తోందని, దీంతో స్థానిక ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని మండిపడ్డారు.గత వారం రోజులుగా చెత్తకుప్పల్లో చెలరేగుతున్న మంటలతో భారీగా పొగ వ్యాపిస్తుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రివేళల్లో దాదాపుగా నాలుగు కిలోమీటర్ల మేర పొగ కమ్మేస్తుండటంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు శ్వాసకోశ, కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని కార్యదర్శి జి. వీరేంద్ర ప్రసాద్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా లక్షల టన్నుల చెత్త డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి నాయకులు పూర్తిగా విస్మరించారని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డంపింగ్ యార్డ్‌ను తొలగించి బయో మైనింగ్ చేపడతామని, ఆ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు.రాష్ట్ర మంత్రి నారాయణ, స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ స్వయంగా 2026 జనవరికి డంపింగ్ యార్డ్‌ను తరలిస్తామని ప్రకటించినప్పటికీ మే నెల వచ్చినా పరిస్థితి మారలేదని మండిపడ్డారు. ప్రస్తుతం కూడా అదే ప్రదేశానికి చెత్త తరలిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు.డంపింగ్ యార్డ్‌లో చెలరేగుతున్న మంటలను వెంటనే అదుపు చేయాలని, విషపూరిత పొగను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే రాజీవ్ కాలనీ పంచాయతీ ప్రజలు, లెక్చరర్స్ కాలనీ, రెయిన్‌బో అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. సమావేశంలో మున్నా, వలి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ నియామకాల్లో గిరిజనులకు న్యాయం చేయాలి

**పురపాలక కమిషనర్ కు ఎరుకల యువ సైన్యం పోలా వీరాంజనేయులు వినతి**



**శ్రీ సత్యసాయి / ధర్మవరం, మే 08,(రిపబ్లిక్ న్యూస్):**
ధర్మవరం పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న పీహెచ్, నాన్-పీహెచ్ ఉద్యోగాల నియామకాల్లో గిరిజనులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం మునిసిపల్ కమిషనర్ ను కలిసి పోలా వీరాంజనేయులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పోలా వీరాంజనేయులు మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలోని నియామకాల్లో ఎస్టీలకు కేటాయించిన 6 శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కాకపోవడం వల్ల గిరిజన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం రిటైర్మెంట్, ఇతర కారణాల వల్ల ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ పోస్టులు గిరిజన నిరుద్యోగులకే కేటాయించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.దీనిపై మునిసిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈసారి చేపట్టబోయే నియామకాల్లో గిరిజనులకు కేటాయించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేస్తామని, అర్హులైన గిరిజన అభ్యర్థులకు ఖచ్చితంగా ప్రాధాన్యత ఇచ్చి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గిరిజన సంక్షేమం పట్ల కమిషనర్ చూపిన సానుకూలత పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు

# ఎల్లమ్మ, గంగమ్మ అమ్మవార్ల పూజా కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి





**కల్లూరు ప్రతినిధి, మే 8 (రిపబ్లిక్ న్యూస్)**కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీరాములు గ్రామ ఎల్లమ్మ మరియు గంగమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రామభూపాల్ రెడ్డి, గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు పెద్దపాడు శ్రీధర్ రెడ్డి ,చిన్నటేకూరు ఈశ్వరయ్య ,మాజీ కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి , నారాయణ రెడ్డి, పెద్ద టేకూరు హనుమంత రెడ్డి, మహేష్ , నాయకల్ చంద్రారెడ్డి , బొల్లవరం మస్తాన్ , సత్యం రెడ్డి , దూపాడు నాగేశ్వర్ రెడ్డి , పర్ల అశోక్ రెడ్డి, మార్కాపురం మద్దిలేటి, సాయి కృష్ణ ,పాలకొలను రమేష్ ,బొల్లవరం ఈశ్వరయ్య మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ తెలంగాణ హోంగార్లను తన రాష్ట్రాలకు పంపించాలి






**కర్నూలు ప్రతినిధి, మే 8 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర డిజిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సి వి .ఆనంద్ గారిని మరియు హోంగార్డ్స్ అడిషనల్ డీజీ నుండి డీజీ గా ప్రమోషన్ పొందిన స్వాతి లక్రా మేడం గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుప్పాల అశోక్, సీనియర్ హోమ్ గార్డ్ రాజేందర్ రెడ్డి ఏడుకొండలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు మోహన్ నాయక్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# కర్నూలు రోడ్డు రైల్వే గేటు వద్ద మరమత్తులు...







**గుత్తి మే08 : (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణంలో గుత్తి పోలీస్ స్టేషన్ మీదగా బాట సుంకలమ్మ దేవస్థానం కు వెళ్లేటువంటి దారిలో ఉన్నటువంటి రైల్వే గేటుని 9వ తేదీ నుండి నుండి 13 వ తేదీ వరకు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని ఈ క్రమంలో తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుందని కావున వాహనదారులందరూ ద్విచక్ర వాహనాదారులు మరియు ఆటోలను రైల్వే గేట్ కి ప్రక్కన ఉన్నటువంటి బ్రిడ్జి మార్గం ద్వారా రాకపోకలు అవకాశం కలదు అని మిగతా భారీ వాహనాలు అనగా లారీలు బస్సులు ,కార్లు, మొదలగు వాహనాలు అటువైపు రావడానికి అవకాశం లేదు అని ప్రతి ఒక్క వాహనదారులు మరియు ప్రయాణికులు గమనించి మరమ్మత్తులు చేయు దినములలో కొత్తపేట బ్రిడ్జి వైపు నుంచి ప్రయాణం సాగించాలని, ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని గుత్తి సిఐ రామారావు, గుత్తి ఎస్సై సురేష్ తెలపడం జరిగినది.

# మ్యాజిక్ ఫిగర్ లేకపోవడం గవర్నర్ తప్పా ?

**మే 8, (రిపబ్లిక్ న్యూస్):**



రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, చట్టాలు, శాసనసభ, లోక్‌సభ అంటే తెలియని వారంతా..ఇప్పుడు చట్టసభలకు ఎన్నికవుతున్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఉన్న వెసలుబాటు కారణంగా ఎవ్వరైనా చట్టసభలకు ఎన్నిక కావచ్చు. ఎన్నికయ్యాక అయినా చట్టాలు, రాజ్యాంగ గురించి తెలుసుకుంటే బాగుండేది. కానీ అలా జరగడం లేదు. డబ్బులు, పలుకుబడి, మందబలం ఉంటే ప్రజాప్రతినిధులు అవుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఏమీ తెలియకండా బయట ఉండేవారు చట్టాల గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడేస్తున్నారు. తమిళనాడు విషయంలో ఇదే జరుగుతోంది. టివికె పార్టీ పార్టీ పెట్టి,108 సీట్లు నెగ్గి, అత్యధిక మెజార్టీ సీట్లతో విజయ్ ముందున్నారు. ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 118 సీట్లు ఉండాలి. కేవలం అందరికన్నా మెజార్టీ సాధిస్తే లేదా అతిపెద్ద పార్టీగా అవతరిస్తే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రూల్ ఏమీ లేదు. 118 సీట్లకు సంబంధించి మద్దతు పత్రాలను సమర్పించాలని గవర్నర్ విశ్వనాథ్ కర్లేకర్ కోరడంలో కూడా వింతేమీ లేదు. మద్దతు ఉందని తెలిస్తే తప్పకుండా ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాల్సిందే. అలా కాకుండా అతిపెద్ద పార్టీగా గెలిచాం కనుక ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాలని గవర్నర్‌ను డిమాండ్ చేయడం సరికాదు. అలాగే గవర్నర్‌ను నిందించడం అంతకన్నా సరికాదు. అందుకే చట్టం, రాజ్యాగం తెలియని నటులు ప్రకాశ్ రాజ్, విశాల్, కాంగ్రెస్ నేతలు గవర్నర్ తీరును తప్పు పడుతున్నారు. వీరంతా బిజెపి వ్యతిరేకులు కనుక గవర్నర్‌ను తప్పు పడుతున్నారు. గతంలో అనేక రాష్ట్రాల్లో ఇలా మద్దతు ఉన్నా లేకున్నా ప్రభుత్వాల ఏర్పాటుకు పిలిచి, బొక్కబోర్లా పడ్డ సంఘటనలు ఉన్నాయి. అలాగే హార్స్ ట్రేడింగ్ జరగడం చూశాం. కాబట్టి గవర్నర్ అనుసరించిన విధానమే రాజ్యాంగబద్ధం. అందుకే ఎన్నికల ఫలితాలు వచ్చి ఐదు రోజులు కావస్తున్నా.. వ్యవహారం ముందుకు కదలడం లేదు. టివికె అధినేత విజయ్‌కు మద్దతు ఇచ్చే వారు లేఖలు సమర్పించి ఉంటే ఈ పంచాయితీ రాదు. తమిళనాడు రాజకీయం రసకందాయంలో పడడానికి హంగ్ ఏర్పడడమే ప్రధాన కారణం. అలాగే గట్టిగా ఏ ఒక్క పార్టీ కూడా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించలేదు. ఐదు సీట్లు కాంగ్రెస్ మాత్రమే ప్రకటించింది. అదికూడా మద్దతు లేఖ సమర్పించలేదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ, కూటమికి మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడింది. దీనికి గవర్నర్ తప్పు కాదు.ఆయన బిజెపి మనిషి కనుక ఇలా చేశారని అనేవాళ్లు మూర్ఖులు తప్ప మరొకరు కాదు. 234 సీట్లున్న తమిళనాడు అసెంబ్లీలో సినీ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల్లో గెలిచి మెజారిటీకి కాస్తా దూరంలో నిలిచి పోయారు. స్టాలిన్ నాయకత్వం లోని డీఎంకే కూటమి 73 స్థానాలకు పరిమితం కాగా, పళనిస్వామి నేతృత్వంలోని అన్నా డీఎంకే కూటమి 53 స్థానాలు గెలుచుకున్నది. ఈ మూడింటిలో ఏవో రెండు పార్టీలు కలిస్తే తప్ప ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం లేదు. ఎవరికి వారే భీష్మించుకొని కూర్చోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ఆగిపోయింది. గవర్నర్‌ను విజయ్ సంప్రదించినా ఫలితం దక్కలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించా లంటే మ్యాజిక్ ఫిగర్ సభ్యుల మద్దతు తప్పనిసరి అని గవర్నర్ స్పష్టంచేశారు. దీంతో తమిళనాడులో సీఎం పీఠం ఎవరిది అనే తీవ్ర ఉత్కంఠ దేశవ్యాప్తంగా నెలకొన్నది. బీహార్‌లో 2005 ఎన్నికల్లో జేడీయూ, ఆర్జేడీ, ఎల్‌జేపీలో ఏ పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్ దాటలేదు. దీంతో అక్కడ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన నెలకొన్నది. తాము ఎవరికీ మద్దతిచ్చేది లేదని మూడు పార్టీల నేతలు భీష్మించుకున్నారు. విధి లేని పరిస్థితుల్లో గవర్నర్ బూటాసింగ్ రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేశారు. అసెంబ్లీ రద్దు చేశారు. వ్యవహారం కోర్టు దాకా వెళ్లింది. ప్రతిష్టంభన పేరుతో అసెంబ్లీని రద్దు చేయడం అప్రజాస్వామికమని సుప్రీంకోర్టు తప్పుపట్టింది కానీ అప్పటికే రద్దయిన అసెంబ్లీ పునరుద్ధరించలేదు. ఆరునెలలకే అసెంబ్లీ ఎన్నికలు జరిగి జేడీయూ అధికారంలోకి వచ్చింది. సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం గవర్నర్ తొలుత మెజారిటీ సాధించిన పార్టీకి లేదా ప్రీపోల్ సంకీర్ణానికి అవకాశం ఇవ్వాలి. లేదా ఎన్నికల తర్వాత ఏర్పడ్డ సంకీర్ణానికి అవకాశం ఇచ్చి బలపరీక్షకు పురమాయిం చాలి. సర్వసాధారణంగా జరుగుతున్న తంతు ఇదే. ఎన్నికల్లో ఎవరికీ మెజారిటీ రాని సందర్భంలో అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆహ్వానించ వచ్చునా లేదా అన్న విషయంలో మాత్రం గవర్నర్లు ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. అలా తీసుకున్న సందర్భం లో విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఇలా గోవా, కర్నాటక, మహారాష్ట్రల్లో తలబొప్పి కట్టిన సంఘటనలు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 నిబంధన ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు. గవర్నర్ అభీష్టం ఉన్నంతకాలం వారు పదవిలో ఉంటారు. ఈ మేరకు గవర్నర్‌లు అంతా ఒకే రీతిన వ్యవహరించారు. కానీ ఎన్నికల్లో హంగ్ ఏర్పడితే ముందుగా ఎవరిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలన్న విషయంలో ఒక విధానం అంటూ లేకుండా పోయింది. అక్కడే గవర్నర్ల విచక్షణాధికారం చట్టాన్ని అపహాస్యం చేసిన సందర్భాలు చూశాం. రాజకీయ నేతలను గవర్నర్లుగా నియమించడం మొదలయ్యాక విచక్షణాధికారం ఆయా పార్టీల విధానాలకు అనుగుణంగా మారింది. ఇలాంటి దుష్ట సంప్రదాయాలను కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టింది. బిజెపి కొనసాగిస్తోంది. అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలా వద్దా అనే విషయంలో ఒక స్పష్టత ఇస్తే తమిళనాడు వంటి వివాదాలు భవిష్యత్తులో తలెత్తవు. ఆ దిశగా కేంద్రం రాజ్యాంగ సవరణ చేస్తే మరీ మంచిది. డీఎంకే, అన్నాడీఎంకే కూటములు ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రాని నేపథ్యంలో విజయ్‌కి గవర్నర్ అవకాశం ఇస్తే పెద్దగా అభ్యంతరాలు ఎందుకని చాలామంది ప్రశ్నిస్తున్నారు. కానీ ఇక్కడా గవర్నర్ తన పరిధి మేరకు, రాజ్యాంగ బద్దంగానే మద్దతు లేఖలు కోరారు. అందులో తప్పుకూడా లేదు. తన బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కావాలని అడగడంతోనే అక్కడ మెలిక ఉంది. అధికారంలోకి వచ్చిన తరవాత ఓ పదిమంది ఎమ్మెల్యేలను కొనడం సులువు. అలాంటి ఉదాహరణలు కోకొల్లలు. కాబట్టి హార్స్ ట్రేడింగ్‌కు అవకాశం లేకుండా, నడుచుకోవాలన్న గవర్నర్ నిర్ణయం సమర్థనీయం. అన్నా డీఎంకే, డీఎంకేల్లో ఒకరు మద్దతిస్తే విజయ్ ముఖ్యమంత్రి కావచ్చు. లేదా డీఎంకే, అన్నా డీఎంకే కూటములు కలిస్తే కాంగ్రెస్, బీజేపీ సహకారం లేకపోయినా ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగే 121 సీట్ల బలం వారికి ఉన్నది. ఈ క్రమంలో గవర్నర్‌ను విమర్శించే వారు చట్టాలను, రాజ్యాంగాన్ని తెలుసుకుంటే మంచిది. మరీ ముఖ్యంగా సినిమా నటులకు ఇది వర్తిస్తుంది.

## రాయలసీమ కాదు...రాయల్ సీమ

### రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ఎక్స్‌లో బాబు పోస్ట్

**అమరావతి, మే 8, (రిపబ్లిక్ న్యూస్):**




ఏపీకి ప్రపంచ ప్రఖ్యాత ఐకానిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' రాబోతోంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాయలసీమ ఇప్పుడు రాయల్‌సీమ' అనే టైటిల్‌తో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్న ఫొటోను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. ఈ ఫొటోకి 'రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్' అంటూ క్యాప్షన్ పెట్టారు. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ).. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ పరిశ్రమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం సత్యవేడు పరిధిలోని వన్నెలూరు, రాళ్లకుప్పం గ్రామాల్లో సుమారు 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5,000 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గురువారం జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రావడంపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ రోజుల్లో బు÷-లలెట్ బండి నడిపిన సంగతులను సీఎం గుర్తుచేసుకున్నారు. 'కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా.. ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చాం' అంటూ ఆనాటి జ్ఞాపకాలను చంద్రబాబు పంచుకున్నారు.

## పోలీస్ అధికారి భార్య హత్య

**నేపాలీ గ్యాంగ్‌గా అనుమానం**

**క్లూ ఆధారంగా వేంగంగా విచారణ**

**నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి**

**హైదరాబాద్, మే 8, (రిపబ్లిక్ న్యూస్):**



జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజా (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనుజాను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ దారుణం చేసిందని తెలిపారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనుజ గ్రౌండ్ ఫ÷-లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం ఆమె హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని.. అప్పటి నుంచి తనుజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. నిందితులు బ్యాక్ గేట్ నుంచి ఇంట్లోకి ప్రవేశించారని.. ఘటన అనంతరం వెనుక నుంచి పారిపోయారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

----

## అమెరికా, ఇరాన్ యుద్ధం...
## చమురు కంపెనీలకు రూ.30 వేల కోట్ల నష్టం

**యుద్ధానికి ముందు 70 డాలర్లుగా ఒక బ్యారెల్ ముడి చమురు ధర**

**ఇప్పుడు 100 డాలర్లు పలుకుతున్న వైనం**

**అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ భారత్‌లో మాత్రం స్థిరంగా ధరలు**



అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతున్నాయి. అయితే మన దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు యథాతథంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ముడిసరుకు ధర ఒక దశలో యాభై శాతం పెరిగింది. కానీ మన వద్ద చమురు కంపెనీలు ధరలను స్థిరంగా కొనసాగించాయి. దీంతో చమురు కంపెనీలకు రూ.30 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ఒక బ్యారెల్ ముడి చమురు ధర 70 డాలర్ల వద్ద ఉండగా, ప్రస్తుతం 100 డాలర్లకు పైగా పలుకుతోంది. ఒక దశలో 144 డాలర్లకు కూడా చేరుకుంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఇంధన సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాయి.అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ, దేశీయ చముర రంగ సంస్థలు పెంచకపోవడంతో ఈ మూడు కంపెనీలు రూ.30 వేల కోట్ల నష్టాన్ని చవిచూశాయి. కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది. దీంతో నష్టాలు రూ.62,500 కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు తగ్గాయి.అంతర్జాతీయంగా పెరిగిన ముడి చమురు ధరకు అదనంగా మరికొన్ని ఖర్చులను భరించాల్సి వచ్చింది. రవాణా నౌకలను దారి మళ్లించడం, బీమా ప్రీమియాలు పెరగడం వంటి ఖర్చులు జత కలిశాయి.

## ముగిసిన దశాబ్దాల బంధం

**ఇండియా కూటమికి గుడ్ బై చెప్పిన డీఎంకే..**

**లోక్‌సభ స్పీకర్ డీఎంకే ఎంపీ కనిమొళి లేఖ**

**కాంగ్రెస్ ఎంపీలతో కాకుండా విడిగా సీట్లు కేటాయించాలని విన్నపం**

**కాంగ్రెస్ తో పొత్తు ముగిసిందని వెల్లడి**



తమిళనాడు రాజకీయాల్లో భూకంపం వంటి పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మొదలైన విభేదాలు, ఇప్పుడు జాతీయ స్థాయిలో డీఎంకే - కాంగ్రెస్ మధ్య దశాబ్దాల కాలం నాటి పొత్తు తెగిపోయేలా చేశాయి. టీవీకే అధినేత విజయ్‌కు కాంగ్రెస్ మద్దతు తెలపడంపై ఆగ్రహంగా ఉన్న డీఎంకే, చివరకు కాంగ్రెస్‌తో బంధాన్ని అధికారికంగా తెంచుకుంది.మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, లోక్‌సభలో తమ పార్టీ సభ్యులకు కాంగ్రెస్ ఎంపీలతో కాకుండా విడిగా సీటింగ్ కేటాయించాలని డీఎంకే ఎంపీ కనిమొళి స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. కాంగ్రెస్‌తో పొత్తు ముగిసినందున, ఇకపై వారితో కలిసి కూర్చోవడం సముచితం కాదని ఆమె స్పష్టం చేశారు. ఈ నిర్ణయం 'ఇండియా' కూటమికి జాతీయ స్థాయిలో పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.రాజకీయ వైరం ఇప్పుడు క్షేత్రస్థాయిలో భౌతిక దాడులకు దారితీసింది. మైలదుత్తురైలో కాంగ్రెస్ కార్యకర్తలపై డీఎంకే మద్దతుదారులు దాడులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నిన్నటి వరకు మిత్రపక్షాలుగా ఉన్న ఇరు పార్టీల శ్రేణులు ఇలా వీధుల్లో ఘర్షణకు దిగడం తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అగ్రనాయకత్వం మధ్య మొదలైన విభేదాలు కార్యకర్తల మధ్య శత్రుత్వానికి దారితీయడం ఆందోళన కలిగిస్తోంది.కాంగ్రెస్ దూరం కావడంతో డీఎంకే ఇప్పుడు ఒంటరిగా లేదా కొత్త మిత్రుల కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్ అండగా నిలవడంతో రాష్ట్రంలో కొత్త పవర్ సెంటర్ ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిణామాలు కేవలం తమిళనాడుకే పరిమితం కాకుండా, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కూడా ప్రతిపక్షాల ఐక్యతపై ప్రభావం చూపేలా ఉన్నాయి.

## ఉదయం 11 గంటలకు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం చేస్తారు: బాలకృష్ణన్



**విజయ్‌కు మద్దతుగా గవర్నర్‌కు లేఖను అందజేసినట్లు వెల్లడి**

**ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని విజయ్‌కి గవర్నర్ సూచించారని వెల్లడి**

**బయటి నుంచే మద్దతిస్తామన్న వామపక్షాలు**

టీవీకే అధ్యక్షుడు విజయ్ ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని సీపీఐ(ఎం) నాయకుడు కే.బాలకృష్ణన్ తెలిపారు. ప్రమాణ స్వీకారం కోసం ఆహ్వానాలు పంపించడం జరుగుతుందని అన్నారు. టీవీకే అధినేత విజయ్‌కి మద్దతిస్తూ తాము గవర్నర్‌కు లేఖను అందజేశామని తెలిపారు.

విజయ్ గవర్నర్‌ను కలిశారని, తగినంత బలం ఉండటంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని గవర్నర్ సూచించినట్లు చెప్పారు. తాము ప్రభుత్వానికి మద్దతు పలికినందుకు గాను విజయ్ అక్కడి నుంచి నేరుగా తమ కార్యాలయానికి వచ్చి ధన్యవాదాలు తెలియజేశారని చెప్పారు.టీవీకే పార్టీకి మొదట ఐదుగురు సభ్యులు ఉన్న కాంగ్రెస్ మద్దతు పలికింది. ఈరోజు సీపీఐ, సీపీఎం, వీసీకే కూడా మద్దతు తెలపడంతో విజయ్ సారథ్యంలో ప్రభుత్వం కొలువుతీరేందుకు అంతా సిద్ధమైంది.టీవీకేకు తాము బయటి నుంచి మద్దతిస్తామని, ప్రభుత్వంలో చేరబోమని సీపీఎం నేత యు.వాసుకి తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ, సీపీఐ, సీపీఎం రాష్ట్ర కమిటీలు ఈరోజు సమావేశమయ్యాయని, టీవీకే ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతివ్వాలని నిర్ణయించుకున్నాయని తెలిపారు. అసెంబ్లీలో బలపరీక్ష సమయంలో కచ్చితంగా టీవీకేకు మద్దతుగా ఓటు వేస్తామని స్పష్టం చేశారు. తాము మంత్రివర్గంలో మాత్రం చేరబోమని తెలిపారు.

# సతీలీలావతితో ఏంచెప్పాలనుకున్నారో..?


## రొటీన్ కథతో బోరింగ్ సినిమా



దాదాపు పదిహేనేళ్ళ క్రితం 'అందాల రాక్షసి' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఉత్తరాఖండ్ బ్యూటీ లావణ్య త్రిపాఠి ఇవాళ తెలుగువారింటి కోడలు. కథానాయకుడు వరుణ్ తేజ్ తో ఆమె వివాహం 2023లో అయ్యింది. పెళ్ళికి ముందు లావణ్య త్రిపాఠి ఉమెన్ సెంట్రిక్ మూవీ 'హ్యాపీ బర్త్ డే' చేసింది. పెళ్ళి తర్వాత మరోసారి అదే తరహాలో 'సతీ లీలావతి' సినిమాలో టైటిల్ రోల్ ప్లే చేసింది. అప్పట్లో 'హ్యాపీ బర్త్ డే' ఆమెకు చేదు అనుభవాన్ని అందించింది. మరి ఇప్పుడు 'సతీ లీలావతి' ఎలాంటి అనుభవాన్ని అందించిందో చూద్దాం. చిన్నప్పటి నుండి తల్లిదండ్రులు (పవిత్ర లోకేష్, నరేశ్) చీటికీమాటికి కీచులాడుకోవడంతో చిన్నారి లీల (లావణ్య త్రిపాఠి) మానసికంగా బాగా డిస్టర్బ్ అవుతుంది. పెరిగి పెద్దయ్యాక సైకియాట్రిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) ఆమెలో కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచుతాడు. సేతులోని గుడ్ క్వాలిటీస్ నచ్చి అతన్నే ఆమె పెళ్ళాడుతుంది. సేతు కారణంగా ఆమె మూడేళ్ళలో స్టార్ డైరెక్టర్ గా ఎదుగుతుంది. అక్కడ నుంచే ఆమె కష్టాలు మొదలవుతాయి. భార్య షూటింగ్స్ బిజీలో తనను పట్టించుకోక పోవడంతో సేతు డిప్రెషన్ కు లోనవుతాడు. ఆ సమయంలో నర్స్ నికోలా సెబాస్టియన్ (మడోన్నా సబాస్టియన్) కు దగ్గరవుతాడు. భార్యకు విడాకులిచ్చి... నికోలాను పెళ్ళి చేసుకోవాలని సేతు అనుకుంటాడు. ఆ విషయాన్ని లీలకు చెప్పినప్పుడు ఆమె ఎలా రియాక్ట్ అయ్యింది? ప్రేమించి మరి పెళ్ళి చేసుకున్న భర్త దూరం అవుతాడని తెలిసి ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది? ఈ ప్రేమజంట విడిపోయిందా? తప్పులు దిద్దుకుని జీవితాన్ని కొనసాగించిందా? దానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ? అనేదే ఈ సినిమా కథ. చిన్న చిన్న కారణాల వల్ల భార్య భర్తలు విడిపోవడం చూస్తున్నాం. ఈ కథలోనూ అలాంటి సిల్లీ రీజనే దర్శకుడు తీసుకున్నాడు. భార్య దర్శకురాలని తెలిసి, ఆమె తనకు తగినంత సమయం ఇవ్వలేదని గుర్తించి, అదీ సైకాలజిస్ట్ అయిన ఓ వ్యక్తి అదే కారణంతో ఆమెకు విడాకులు ఇవ్వాలనుకోవడం సిల్లీగా అనిపిస్తుంది. విడాకులు తీసుకోబోతున్న ప్రేమజంట అనేది ఈ మూవీలోని బేసిక్ పాయింట్! అందుకు కారణంగా చూపించిన పాయింట్ చాలా బలహీనంగా ఉండటంతో ఆ తర్వాత వచ్చే ఏ సన్నివేశాలతోనూ ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని పరిస్థితి నెలకొంది. భార్యాభర్తలు ఎలాంటి అభిప్రాయభేదాలు ఉన్నా కలిసి కాపురం చేయాలంటూ లీల తల్లిదండ్రులనే దర్శకుడు ఉదాహరణగా చూపుతాడు. ఈ పాయింట్ ఎన్నో సినిమాలలో చూపించిందే! అందులో కొత్తదనం లేదు. భార్యను అపార్థం చేసుకుని దూరం అవ్వాలనుకున్న భర్త తిరిగి తప్పు తెలుసుకుని భార్యకు దగ్గరయ్యే కథలు కోకొల్లలుగా వచ్చాయి. కాకుంటే ఇందులో హీరోయిన్ డైరెక్టర్. ఆమె ప్రొఫెషన్ ను బేస్ చేసుకుని కొన్ని కామెడీ సీన్ ను దర్శకుడు తాతినేని సత్య తెరకెక్కించాడు. కానీ ఆ సన్నివేశాలు పేలవంగా ఉండి, ప్రేక్షకుడి సహనాన్ని పరీక్షించాయి. దాంతో సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఏదో కంగాళీగా సాగినట్టే అనిపిస్తుంది. నటీనటుల విషయానికి వస్తే లావణ్య త్రిపాఠి తెరమీద అందంగా ఉంది. కథానుగుణంగా యాక్షన్ సీన్స్ కూడా చేసింది. కాకపోతే సెంటిమెంట్ సీన్స్ పండించలేకపోయింది.

# పల్లెటూరు ప్రేమకథ..

# 'గోదారి గట్టుపైన'



మేం ఫేమస్ చిత్రంతో యూత్ ఆడియెన్స్‌కు చేరువైన సుమంత్ ప్రభాస్, సుదీర్ఘ విరామం తర్వాత నటించిన తాజా చిత్రం 'గోదారి గట్టుపైన'. ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే గోదావరి తీర ప్రాంత నేపథ్యంలో, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే సున్నితమైన భావోద్వేగాల మధ్య దర్శకుడు సుభాష్ చంద్ర ఈ చిత్రంను తెరకెక్కించారు. కోనసీమలోని ఓ మారుమూల గ్రామంలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే శ్యామ్ బాబు (జగపతిబాబు)కు తన కూతురు మాయ (నిధి ప్రదీప్) అంటే ప్రాణం. ఆమె సంతోషమే తన ప్రపంచంగా బ్రతుకుతుంటాడు. అయితే, మాయ జీవితంలోకి ఆటో డ్రైవర్ రాజు (సుమంత్ ప్రభాస్) ప్రవేశించడంతో కథ మలుపు తిరుగుతుంది. వీరిద్దరి మధ్య చిగురించిన ప్రేమ, భిన్నమైన సామాజిక నేపథ్యాల కారణంగా తండ్రీకూతుళ్ల మధ్య ఎలాంటి సంఘర్షణకు దారితీసింది? చివరకు ప్రేమ గెలిచిందా లేక తండ్రి బాధ్యత గెలిచిందా? అనేదే ఈ చిత్ర ప్రధానాంశం. తెలంగాణ యాసకు అలవాటు పడిన సుమంత్, ఈ సినిమాలో గోదావరి యాసను ఎంతో సహజంగా పలికించి ఆశ్చర్యపరిచారు. ఆటో డ్రైవర్

పాత్రలో ఆయన నటన పరిణతి చెందింది. కూతురి భవిష్యత్తు కోసం ఆరాటపడే సగటు తండ్రి పాత్రలో జగపతిబాబు మరోసారి తన నటనా విశ్వరూపాన్ని ప్రదర్శించారు. సినిమాకు ఆయనే ప్రధాన బలం. తొలి సినిమా అయినప్పటికీ, భావోద్వేగపూరితమైన సన్నివేశాల్లో నిధి చక్కటి ప్రతిభ కనబరిచారు. నెల్లూరు సుదర్శన్ మార్క్ కామెడీ సినిమాకు పెద్ద ఎసెట్. బోరింగ్ సీన్స్‌లో కూడా తన పంచ్‌లతో థియేటర్‌లో నవ్వులు పూయించారు. దర్శకుడు సుభాష్ చంద్ర పాత కథనే తీసుకున్నప్పటికీ, దానికి భావోద్వేగాలను అద్ది తెరకెక్కించిన తీరు బాగుంది. సాయి సంతోష్ సినిమాటోగ్రఫీ గోదావరి అందాలను, పల్లెటూరి వాతావరణాన్ని వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించింది. నాగవంశీ అందించిన నేపథ్య సంగీతం సన్నివేశాలను ఎలివేట్ చేయడంలో సక్సెస్ అయింది. సినిమా ప్రథమార్ధం ప్రేమకథ మరియు కామెడీతో సరదాగా సాగిపోతుంది. సెకండాఫ్ పూర్తిగా ఎమోషన్స్ మీద ఆధారపడింది. కొన్ని చోట్ల కథ నెమ్మదించినట్లు అనిపించినా, క్లైమాక్స్ వైపు వెళ్లేకొద్దీ తండ్రీకూతుళ్ల బంధం ప్రేక్షకులను కదిలిస్తుంది. 'అమ్మ బాగుంటేనే ఇల్లు బాగుంటుంది', 'అతను ఫ్యాక్టరీకి కాదు.. కుటుంబానికి సెక్యూరిటీ గార్డ్' వంటి సంభాషణలు మనసును హత్తుకుంటాయి. మొత్తానికి 'గోదారి గట్టుపైన' ఎటువంటి ఆర్భాటాలు లేకుండా సాగే ఒక స్వచ్ఛమైన కుటుంబ కథా చిత్రం. వేసవి సెలవుల్లో కుటుంబంతో కలిసి చూడదగ్గ ఒక పాజిటివ్ ఫ్యామిలీ డ్రామాగా దీనిని అభివర్ణించవచ్చు.

# బాలయ్యతో జత కట్టనున్న బాలీవుడ్ బ్యూటీ

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ గోపీచంద్ మలినేనిల కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్‌బీకే111 సినిమా గురించి వస్తున్న ఈ లేటెస్ట్ అప్‌డేట్ నందమూరి అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఈ చిత్రంలో బాలయ్యతో బాలీవుడ్ బ్యూటీ నర్గీస్ ఫఖ్రీ జతకట్టనున్నట్టు సమాచారం. మరోవైపు, 'వీరసింహారెడ్డి' వంటి మాస్ హిట్టు తర్వాత బాలయ్య, గోపీచంద్ వీరిద్దరూ కలుస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. గతంలో గోపీచంద్ మలినేని సినిమాల్లోని ఐటెం సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో మనకు తెలిసిందే. ఈసారి ఆ జోరును మరింత పెంచేందుకు బాలీవుడ్ నటి నర్గీస్ ఫఖ్రీని రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. 'రాక్ స్టార్' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నర్గీస్, బాలయ్య ఎనర్జీకి తోడైతే స్క్రీన్ పై గ్లామర్ అండ్ మాస్ విజువల్స్ అదిరిపోతాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఒక స్టూడియోలో ఈ పాట కోసం చిత్ర బృందం ఒక భారీ సెట్‌ను నిర్మించింది. సమాచారం ప్రకారం, ఈ పాట షూటింగ్ ఈ రోజు (మే 8) నుంచే ప్రారంభం కానుంది. తమన్ అదిరిపోయే మాస్ ట్యూన్ ఇచ్చారని, బాలయ్య తనదైన సిగ్నేచర్ స్టెప్పులతో రచ్చ చేయబోతున్నారని టాక్. గోపీచంద్ మలినేని కూడా బాలయ్యను పక్కా మాస్ యాక్షన్ అవతారంలో చూపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.







# రామ్ చరణ్ 'పెద్ది' సెట్స్ పై చిరంజీవి సందడి...!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, యువ దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా సెట్స్‌పై తాజాగా మెగాస్టార్ చిరంజీవి సందడి చేశారు. ఈ విషయాన్ని దర్శకుడు బుచ్చిబాబు సోషల్ మీడియా ద్వారా పంచుకుంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిరంజీవి సెట్‌ను సందర్శించినప్పటి వీడియోను ఆయన షేర్ చేశారు.

ఈ సందర్భంగా బుచ్చిబాబు ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. చిరంజీవిని ఉద్దేశిస్తూ, "పెద్ది సెట్స్‌లో బాస్ మరియు నా గురువు. ఇది నా జీవితంలో అత్యుత్తమ జ్ఞాపకాలలో ఒకటి. అవును.. 'పెద్ది' స్ఫూర్తితో నేను కూడా కొంచెం కండలు పెంచాను" అని పేర్కొన్నారు. తన అభిమాన హీరో, గురువు సెట్‌కు రావడంతో బుచ్చిబాబు ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, చిరంజీవితో పాటు దర్శకుడు సుకుమార్ కూడా 'పెద్ది' సెట్స్ ను సందర్శించారు.

రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ఈ చిత్రాన్ని జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# నేను చనిపోలేదు..


## ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నా: శక్తి కపూర్



ప్రముఖ బాలీవుడ్ నటుడు శక్తి కపూర్ (73) తన మరణంపై సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న వదంతులను తీవ్రంగా ఖండించారు. తాను ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నానని స్పష్టం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను విడుదల చేశారు. ఈ తప్పుడు ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు."అందరికీ నమస్కారం. నా మరణం గురించి వస్తున్న వార్తలన్నీ అబద్ధం. నేను ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్నాను. దయచేసి ఆ వార్తలను పట్టించుకోవద్దు" అని శక్తి కపూర్ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఈ విషయంపై తాను సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయబోతున్నానని, ఇలాంటివి చేయడం మంచిది కాదని ఆయన హితవు పలికారు. ఈ వీడియో చూసిన ఆయన అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కామెంట్లు పెట్టారు.కాగా, నాలుగు దశాబ్దాల సినీ కెరీర్‌లో శక్తి కపూర్ ప్రతినాయకుడిగా, హాస్యనటుడిగా సుమారు 700 చిత్రాలలో నటించి తనదైన ముద్ర వేశారు. 'రాజా బాబు', 'అందాజ్ అప్నా అప్నా', 'హంగామా', 'మాలామాల్ వీక్లీ' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలు ఆయన ఖాతాలో ఉన్నాయి.

# ఎన్నారై మోసం కేసు..

## నటి అషురెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ



పెళ్లి పేరుతో ఎన్నారై వ్యాపారవేత్తను మోసం చేశారన్న ఆరోపణలపై నమోదైన క్రిమినల్ కేసులో సినీ నటి అషురెడ్డికి (వెంకట అశ్వినిరెడ్డి) తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపైనా, తన తల్లి యశోదరెడ్డిపైనా నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, దర్యాప్తును నిలిపివేయాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. కఠిన చర్యలు తీసుకోకుండా మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను కూడా తోసిపుచ్చింది. ఈ కేసుపై గురువారం జస్టిస్ జె.శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. పోలీసులు తప్పుడు ఆరోపణలతో కేసు నమోదు చేశారని, దర్యాప్తును నిలిపివేయాలని అషురెడ్డి తరఫు న్యాయవాది కోరారు. అయితే, ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ కేసు నమోదుకు తగిన ఆధారాలున్నాయని తెలిపారు. సుమారు రూ.10.5 కోట్ల నగదు బదిలీ ఆన్‌లైన్‌లోనే జరిగిందని, దర్యాప్తు కొనసాగించాల్సి ఉందని కోర్టుకు వివరించారు. ఇప్పటికే పిటిషనర్‌కు 41ఏ నోటీసులు జారీ చేశామని కూడా పేర్కొన్నారు.

లండన్‌లో ఉంటున్న తన కుమారుడు వై.వి.ధర్మేంద్రను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, అషురెడ్డి, ఆమె తల్లి పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసి మోసం చేశారంటూ హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వై. సత్యనారాయణమూర్తి హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, దర్యాప్తును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి నిరాకరించారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను జూన్ 9వ తేదీకి వాయిదా వేశారు.

# రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి

## - ప్రమాదకర బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు, మెరుగుదల పనులు ముమ్మరం

బనగానపల్లి, బేతంచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్ల పరిశీలన

గుర్తించిన 29 ప్రమాదకర ప్రాంతాలపై వేగవంతమైన పరిష్కార చర్యలు





**నంద్యాల క్రైం, మే 8, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ప్రయాణికుల భద్రతను మెరుగుపరిచేందుకు జిల్లా యంత్రాంగం కీలక చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 29 ప్రమాదకర బ్లాక్ స్పాట్‌లను గుర్తించినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు చివరి షెడ్యూల్లో భాగంగా శుక్రవారం సంబంధిత అధికారులు బనగానపల్లి, బేతంచెర్ల పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్లను నేరుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

### పర్యటన, పరిశీలన వివరాలు

మొదటి విడత 29.04.2026 జాతీయ రహదారి పరిధిలో ఉన్న 9 బ్లాక్ స్పాట్‌లను జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా సందర్శించి పరిశీలించడంతో పాటు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రత్యక ప్రణాళికలను రూపొందించి అమలుచెయ్యాలని సంబందిత అదికారులను ఆదేశించడం జరిగింది.

రెండవ విడత:02-05-2026 న నంద్యాల పట్టణంలోని 6 ముఖ్యమైన ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్‌లను సంబంధిత అధికారులు తనిఖీ చేశారు.

మూడవ విడత:05.05.2026 న డోన్ టౌన్, ఆ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎన్హెచ్-44 నందు 07 ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను సంబంధిత అధికారులు తనిఖీ చేశారు.

నాలుగవ విడత: శుక్రవారం బనగానపల్లి బేతంచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్లను అనగా దద్దనాల చెరువు, అవుకుమెట్ట, రాళ్ల కొత్తూరు, అయ్యలచెరువు బేతంచెర్ల , ఆర్.ఎస్. రంగాపురం, చిన్న మల్కాపురం మొదలగు ప్రాంతాలలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.

### నిర్ణయించిన ప్రధాన మెరుగుదల చర్యలు

నంద్యాల జిల్లాలోని గుర్తించిన 29 బ్లాక్ స్పాట్లను సంబంధిత అధికారులు పరిశీలించి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల వాటి అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి అమలుకు క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రమాదాల నివారణకు అవసరమైన చోట భారీకేటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మరియు రెయిలింగ్ ను, ఘాట్ రోడ్ల వద్ద రోడ్డు వెడల్పు చేసే ప్రక్రియను, సోలార్ బ్లింకర్స్, రంబుల్ స్టిక్స్ ను, పూర్తిస్థాయి లైటింగ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. అంతేకాక స్పీడ్ బ్రేకర్లు, సరైన సైన్ బోర్డులు, రోడ్డు సేఫ్టీకి అవసరమైన ఇతర సూచికలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకర మలుపులు, జంక్షన్ల వద్ద తగినంత వెలుతురు లేకపోవడాన్ని గుర్తించి, అక్కడ కొత్తగా ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. రోడ్డు గ్రేడియంట్ సరిగా లేని జంక్షన్ల వద్ద, రోడ్డు వెడల్పు లేని ప్రాంతాలలో లోపాలను సరిదిద్దడం ద్వారా రాకపోకలను సులభతరం చేయనున్నారు. పై సూచనలను సంబంధిత విభాగాలకు సమర్పించి, తక్షణమే పనులు ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. నంద్యాల జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీవి నాగరాజు డిపో మేనేజర్ బనగానపల్లి, ఎ. చాన్ బాషా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ వెంకటేశ్వరరావు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బేతంచర్ల, సుమన్ డిప్యూటీ ఇంజనీర్, క్రాంతి కుమార్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, డోన్. మధు ఏఈఈ బేతంచెర్ల, మునిస్వామి ఏఈఈ నేషనల్ హైవే, భాస్కర్ రెడ్డి ఈఈ నేషనల్ హైవే కర్నూల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా

# తక్షణ చర్యలు తీసుకోండి

**తాగునీటి సమస్యలపై అమరావతిలో కలెక్టర్‌తో మంత్రి సత్యకుమార్ సమీక్ష**

**ధర్మవరం ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారాలే లక్ష్యం**

**గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి, పశుగ్రాస సమస్యలపై దృష్టి సారించాలి**


**ప్రజల మౌలిక సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం**

**మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీ సత్యసాయి సంక్షేమం, మే 08,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సమావేశంలో సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారితో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న మంచినీటి సమస్యలను మంత్రి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా నీటి సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలకు వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ధర్మవరం పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్లు, అదనపు కుళాయిల ఏర్పాటు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక బృందాలను నియమించి ప్రతి వార్డులో పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. దీనిపై స్పందించిన సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ధర్మవరం పట్టణం, మండలాల్లో తాగునీటి సమస్యలపై నిరంతరం సమీక్ష కొనసాగిస్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధుల కొరత తలెత్తితే జనరల్ ఫండ్ లేదా జిల్లా ఖనిజ నిధి ద్వారా అవసరమైన నిధులను విడుదల చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో కూడా సాగునీటి కొరత, పశుగ్రాస సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కోరారు. రైతులు, పశుపోషకులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు, కాలువల పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన చోట తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఘనంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడి జన్మదిన వేడుకలు



**బండి ఆత్మకూరు, మే 8, (రిపబ్లిక్ న్యూస్):-** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ హెన్రీ డ్యూనెంట్ జయంతి వేడుకలను బండి ఆత్మకూరు మండలంలో గ్రామీణ వైద్యులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం డాక్టర్ హెన్రీ డ్యూనెంట్ జయంతి పురస్కరించుకొని బండి ఆత్మకూరు మండలం రెడ్డి క్రాస్ సబ్ బ్రాంచ్ ప్రతినిధులు స్థానిక వైద్యాధికారి డాక్టర్ భావన, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు , ఏఎస్ఐ అక్బర్ భాషలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సుమారు 200 మందికి వైద్య సేవలు అందించారు. రోగులకు బ్రెడ్డు, అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు షరీఫ్ మాట్లాడుతూ డాక్టర్ హెన్రీ డ్యూనెంట్ జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుసేనాపురం గ్రామంలో వివాహానికి ముఖ్య అతిథిగా హాజరైన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

### వైసిపి యువరాజు సోదరుడు పెళ్లి కు కాటసాని రాంభూపాల్ రెడ్డి





**ఓర్వకల్లు ప్రతినిధి, మే 8 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలో పాణ్యం ఎస్ సి సెల్ అధ్యక్షులు యువరాజు తమ్ముడు సహోదరుడు అయినటువంటి మాశేపోగు రాజు మాణిబిందు వివాహానికి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి వచ్చి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది కార్యక్రమం లోపాణ్యం ఎస్ సి సెల్ అధ్యక్షులు యువరాజు వై ఎస్ ఆర్ సి పి నాయకులు గోపా రమణారెడ్డి ముద్దారం రమేశ్వరరెడ్డి గని శ్రీను వాసులు పద్మనాభం మాశేపోగు రాముడు పాల్గొనడం జరిగింది, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పెళ్లికి హాజరు అయినందుకు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు

## ప్రజల సహకారంతో చోరీల నివారణ సాధ్యం

### .ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి




**నంద్యాల క్రైం, మే 8, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వేసవి కాలంలో పగలు, రాత్రి సమయంలో ఇళ్ల దొంగతనాలు, చోరీ ఘటనలు జరిగే అవకాశం ఉన్నందున నంద్యాల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ తెలియజేశారు.

**సూచనలు:** ఊరికి లేదా ప్రయాణానికి వెళ్లే ముందు తప్పనిసరిగా మీ పరిధిలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. ఇంటికి సెంట్రల్ లాక్ వాడండి, నాణ్యమైన తాళాలు పెట్టండి, బయట గేటుకు లోపలి నుండి తాళం వేసి ఉంచండి. బంగారం, వెండి, నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఎక్కువగా ఉంచకుండా బ్యాంకు లాకర్‌లో భద్రపరచండి. బీరువాకు తాళం వేసిన తరువాత, తాళాము చెవులు బీరువా పైన కాని, బీరువాలోని బట్టల క్రింద కానీ, లేదా ప్రక్కన గోడకు తగిలించడము కానీ చేయరాదు. ఇంటిని వదిలి వెళ్లే సందర్భంలో పొరుగు వారికి సమాచారం ఇవ్వండి. ఇంటి తలుపులు, కిటికీలు ఎప్పుడూ సరిగా మూసి తాళాలు వేయాలి. కొత్త లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100,112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్మెంట్, కాలనీలలో తప్పనిసరిగా సీసీ కెమెరా అమర్చుకొని, నైట్ వాచ్మెన్ వేసవి సెలవులు అయిపోయేంతవరకు అయిన ఏర్పాటు చేసుకోవాలి. స్త్రీలు బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు లేదా ఉదయము, సాయంత్రము వాకింగ్ కి వెళ్ళేటప్పుడు, మెడలోని బంగారు ఆభరణాలు కనిపించకుండా కవర్ చేసుకుంటే మంచిది. తద్వాతా చైన్ స్నాచింగ్ నేరములు జరగకుండా నివారించేందుకు వీలవుతుంది. రద్దీ ఉన్న ప్రదేశాలలో, బస్సులు ఎక్కేటప్పుడు మీ సెల్ ఫోన్ లు, పర్స్‌ల మీద ఎప్పుడు దృష్టి ఉంచండి. మీ ప్రక్కన ఉన్న అపరిచిత వ్యక్తులను ఎప్పుడు అనుమానాస్పదముగానే చూడండి. ఎటిఎంల వద్ద అపరిచిత వ్యక్తుల ద్వారా మీ యొక్క ఏటీఎం కార్డ్ ని వారికి ఇచ్చి ఏటీఎం లో లావాదేవీలను చేయించరాదు, అలాంటి వారు మీ యొక్క ఏటీఎం కార్డ్ ని మార్పు చేసి మోసం చేస్తారు. బ్యాంకుల వద్ద డబ్బు డ్రా చేసుకొని వెల్లునపుడు దృష్టి మరల్చి దొంగతనాలు చేసే అవకాశం ఉంది. ప్రజల సహకారంతో చోరీల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# రేషన్ కార్డ్ దారులు ఈ-కేవైసీ చేయించుకోవాలి.

**నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి.**

**నంద్యాల మే 08,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా కలెక్టర్ నంద్యాల జిల్లా వారు నంద్యాల జిల్లాలోని యావన్మంది రేషన్ ప్రజా పంపిణీ వ్యవస్థ లోని రేషన్ కార్డ్ దారులకు తెలియజేయడం ఏమనగా , జిల్లాలో తెల్ల రేషన్ కార్డ్ పొందిన లబ్దిదారులు ఈ-కేవైసీ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రకటన విడుదల చేయడం జరిగినది. జిల్లాలో మొత్తము 16,21,337 మంది యూనిట్స్ (సభ్యులు ) ఇప్పటివరకు 15,65,916 మంది మత్రమే ఈ-కేవైసీ చేసుకోవడం జరిగింది. ఇంకా 27,820 మంది ఈ-కేవైసీ చేసుకోలేదు. కావున ఈ-కేవైసీ చేసుకొని కార్డ్ దారులు అందరూ వెంటనే మీ సమీపం లోని రేషన్ దుకాణం లేదా గ్రామ, వార్డు సచివాలయం కు వెళ్ళి మీ వేలి ముద్రలు వేసి ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో సూచించారు .

రేషన్ ప్రజా పంపిణీ వ్యవస్థ లో పారదర్శకత కొరకు ప్రతి లబ్ది దారుడు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి అని తెలియజేయడం అయినది . ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, రేషన్ పంపిణీ లో అక్రమాలను పూర్తి గా అరికట్టడానికి రేషన్ కార్డ్ లో వున్న ప్రతి సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి



చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బయో మెట్రిక్ వేలి ముద్రలు లేదా ఇరిస్ (కంటిపాప ) గుర్తింపు ద్వారా కార్డ్ లోని సభ్యుల వివరాలను ధృవీకరించడం జరుగుతుందని, తద్వారా లబ్దిదారులకు , ప్రభుత్వానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఈ-కేవైసీ వలన కలిగే కీలక ప్రయోజనాలు ఉన్నాయి. గతం లో మరణించిన వారు లేదా గ్రామం లో లేని వారి పేర్ల మీద రేషన్ తీసుకొనే అవకాశం ఉండేదని , కావున ఈ-కేవైసీ ద్వారా అటువంటి నకిలీ లబ్దిదారులను గుర్తించి తొలగించడం సులభ మవుతుంది అని అన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి వీలుగా ప్రతి లబ్ది దారుడు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి అని తెలియజేయడం అయినది. నంద్యాల జిల్లా లో ఇంకా 27,820 మంది ఈ-కేవైసీ చేసుకోలేదు, కావున -కేవైసీ చేసుకొని కార్డ్ దారులు అందరూ వెంటనే మీ సమీపం లోని రేషన్ దుకాణం లేదా గ్రామ, వార్డు సచివాలయం కు వెళ్ళి మీ వేలి ముద్రలు వేసి ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో సూచించారు . ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయని పక్షం లో భవిష్యత్ లో రేషన్ సరుకులు ,ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు నిలిచి పోయే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో స్పష్టం చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com